Date:10.01.2015 News paper: Eenadu

# కాకినాడ-శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్‌పై చర్చ

ఈనాడు, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ గ్యాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పాలక మండలి శుక్రవారం సమావేశమైంది. కాకినాడ-శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్ అంశంపై చర్చించింది. కాకినాడలో ద్రవీకృత సహజవాయువు (ఎల్‌ఎన్జీ) టెర్మినల్ నిర్మాణం నేపథ్యంలో రాయల్ డచ్ షెల్‌కు 26 శాతం ఈక్విటీ బదలాయింపుపైనా సమీక్ష నిర్వహించింది. త్వరలోనే మళ్లీ సంస్థ పాలక మండలి పూర్తిస్థాయి సమావేశం ఏర్పాటు చేయాలన్న అభిప్రాయానికి వచ్చింది.